Hans India

# Workshop on Language Learning at Lendi




Dr Sphoirthi, Dr T Haribabu and others at the workshop conducted at Lendi on Friday

KOPPARA GANDHI
VIZIANAGARAM

LENDI engineering college conducted a workshop on importance of language learning.

The workshop is a part of a research project funded by the Mozilla Foundation in collaboration with USAID, focusing on how rural students adapt to language learning in the digital era. Dr. Spoorthi, Assistant Professor of English at NIT Warangal, is currently leading the project and she selected the ELCS Lab at Lendi as an ideal venue for observing and analysing student knowledge.

Dr Spoorthi emphasised the need for students to be future-ready and resilient in facing life's challenges. "There is always a solution to every challenge," she asserted. As part of the session, students were divided into six teams and tasked with preparing a video presentation on their proposed plans to develop technological tools to address future educational and life challenges. All six teams rose to the occasion and successfully presented their ideas with creativity and clarity.

Dr Haribabu Thammineni, Professor & Vice Principal, graced the occasion and addressed the gathering. He appreciated Dr Spoorthi and the NIT Warangal team for selecting Lendi's ELCS Lab as the platform for such an important initiative and thanked them for their collaborative spirit. Vice principal Dr.T.Haribabu, Sravani, Rani, Revathi and others have attended in the workshop.

ఈనాడు
epaper.eenadu.net

# డిజిటల్ యుగంలో భాషాభ్యాసం కీలకం



నిట్ ప్రొఫెసర్ స్ఫూర్తికి జ్ఞాపిక అందజేస్తున్న వైస్ ప్రిన్సిపల్ హరిబాబు

డెంకాడ, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో సవాళ్లకు దీటుగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను ఉపయోగించి డిజిటల్ యుగంలో భాషా అభ్యాసం జరగాలని వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) ప్రొఫెసర్ స్ఫూర్తి అన్నారు. జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఆంగ్ల ప్రయోగశాల వేదికగా వరంగల్ నిట్ సహకారంతో డిజిటల్ ఆంగ్ల భాషాధ్యయనంపై ఒకరోజు వర్క్‌షాప్ శుక్రవారం నిర్వహించారు. యూఎస్ఏఐడీ సహకారంతో మొజిల్లా ఫౌండేషన్ సౌజన్యంతో పరిశోధన ప్రాజెక్ట్‌లో భాగంగా దీన్ని నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ టి.హరిబాబు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అసోసియేట్ అమృత, అధ్యాపకులు శ్రావణి, రాణి, రేవతి, రాజా పాల్గొన్నారు.

Date : 10/05/2025 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo :

ఆంధ్రప్రభ

# రాబోయే సవాళ్లకు ధీటుగా ఈ డిజటల్ యుగంలో భాషా అభ్యాసం జరగాలి

**● లెండి ఆంగ్ల ప్రయోగశాల వేదికగా పిలుపునిచ్చిన నిట్ వరంగల్ ప్రొఫెసర్ స్ఫూరి**



డెంకాడ,మే9(ఆంధ్రప్రభ ): లెండి ఇంజినీరింగ్ కళాశాల ఆంగ్ల ప్రయోగశాల వేదికగా వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) సహకారంతో డిజిటల్ యుగంలో ఆంగ్లభాషాధ్యయనం పై ఓకరోజు వర్క్‌షాప్ నిర్వహించబడింది. డిజిటల్ యుగంలో గ్రామీణ విద్యార్థులు భాషా అభ్యాసానికి ఎలా అనుగుణంగా ఉంటారో దృష్టి సారించి యుఎస్ ఏఐడి సహకారంతో జిల్లా ఫౌండేషన్ నిధులు సమకూర్చిన పరిశోధన ప్రాజెక్ట్ లో భాగంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించబడి నట్లు సంస్థ వైస్ ప్రిన్సిపాల్ డా హరిబాబు తమ్మినేనికి తెలిపారు. వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్, నిట్ వరంగల్‌లోని ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్ఫూర్తి ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా నిర్వహించ తలపెట్టిన సర్వేలు ఇతర కార్యక్రమాలలో ఒకటైన ఈ కార్యశాల సాంకేతిక సాధనాలతో విద్యార్థుల పరస్పర ఆలోచనలను గమనించడానికి, విశ్లేషించడానికి అనువైన వేదికగా ఉన్నందున లెండిలోని ఆంగ్ల ప్రయోగ శాలను ఆమె ఎంచుకున్నట్లు తెలిపారు.వర్క్‌షాప్ సమయంలో, విద్యార్థులు తమ భాషా అభ్యాస ప్రయాణంలో, అలాగే వారి రియల్-టైమ్ ఇంజనీరింగ్ విద్యలో ఈ డి టెక్ సాధనాలు, ఇంటర్నెట్ ,ఇతర డిజిటల్ వనరులను ఉపయోగించడంలో వారి ప్రభావాన్ని అంచనా వేయడానికి ఏ విధముగా ఆలోచన చేపట్టాలో చెప్తూ స్ఫూర్తి వారికి మార్గనిర్దేశం చేశారు. జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడంలో విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ,దృఢంగా ఉండవలసిన అవసరాన్ని డాక్టర్ స్ఫూర్తి నొక్కి చెప్పారు.

10/05/2025 | Vijayanagaram | Page : 5
Source : https://epaper.prabhanews.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలకం

ప్రజాశక్తి- డెంకాడ

రాబోయే సవాళ్లకు ధీటుగా ఆర్టిఫిషిఎల్ ఇంటలిజెన్స్‌ను ఉపయోగించి ఈ డిజిటల్ యుగంలో భాసాభ్యాసం జరగడం కీలకమని నీట్ వరంగల్ ప్రొఫెసర్ స్ఫూర్తి అన్నారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంగ్ల ప్రయోగశాల వేదికగా వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నీట్ సహకారంతో శుక్రవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ స్ఫూర్తి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులో భాగంగా ఒకటైన ఈ కార్యశాల సాంకేతిక సాధనాలతో విద్యార్థులు పరస్పర ఆలోచనలను గమనించడానికి, విశ్లేషించడానికి అణువైన వేదికగా ఉండటం లెండి ఇంజనీరింగ్ కళాశాలను ఎంచుకున్నామన్నారు. విద్యార్థులు తమ భాసాభ్యాస ప్రయాణంలో వారి రియల్ టైం ఇంజనీరింగ్ విద్యలో సాధనాలు ఇంటర్నెట్, ఇతర డిజిటల్ వనరులను ఉపయోగించడంలో వారి ప్రభావాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడతాదన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రాజెక్ట్ అసోసియేట్ అమృత, శ్రావణి, రాణి, రేవతి, రాజా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

Date: 2025-05-10, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

విశాలాంధ్ర

# లెండిలో ఆంగ్ల భాషాధ్యయనంపై వర్క్‌షాప్



**విశాలాంధ్ర - డెంకాడ:** రాబోయే సవాళ్లకు ధీటుగా ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌ను ఉపయోగించి ఈ డిజిటల్ యుగంలో భాషా అభ్యాసం జరగాలని నిట్ వరంగల్ ప్రొఫెసర్ స్ఫూర్తి అన్నారు. లెండి కళాశాల ఆంగ్ల ప్రయోగశాల వేదికగా వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) సహకారంతో డిజిటల్ యుగంలో ఆంగ్ల భాషాధ్యయనంపై ఓకరోజు వర్క్‌షాప్ నిర్వహించబడింది. డిజిటల్ యుగంలో గ్రామీణ విద్యార్థులు భాషా అభ్యాసానికి ఎలా అనుగుణంగా ఉంటారో దృష్టి సారించి సహకారంతో మొజిల్లా ఫౌండేషన్ నిధులు సమకూర్చిన పరిశోధన ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించబడినట్లు సంస్థ వైస్ ప్రిన్సిపాల్ డా హరిబాబు తమ్మినేనికి తెలిపారు. విద్యార్థులు తమ భాషా అభ్యాస ప్రయాణంలో, అలాగే వారి రియల్-టైమ్ ఇంజనీరింగ్ విద్యలో ఇది టీచ్ సాధనాలు, ఇంటర్నెట్‌పై వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రాజెక్ట్ అసోసియేట్ అమృత, శ్రావణి, రాణి, రేవతి, రాజా, షీబా, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

Date: 10/05/2025, Edition: 100(Vizianagaram), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

సాక్షి

# భాషాభ్యాసం చాలా కీలకం

**డెంకాడ:** రాబోయే సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే ఈ డిజిటల్ యుగంలో భాషాభ్యాసం చాలా కీలకమని వరంగల్ నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్ఫూర్తి అన్నారు. ఈ మేరకు మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఆంగ్లప్రయోగశాల ఆంగ్లభాషాభ్యాసంపై శుక్రవారం వర్క్‌షాప్ జరిగింది. గ్రామీణ విద్యార్థులు భాషాభ్యాసానికి ఎలా అనుగుణంగా ఉంటారో అన్న అంశంపై పరిశోధన ప్రాజెక్టులో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. నిట్ ప్రొఫెసర్ స్ఫూర్తి నాయకత్వంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె విద్యార్థుల్లో భాషాభ్యాస ప్రయాణం, రియల్‌టైమ్ ఇంజినీరింగ్‌లో బీటెక్ సాధనాలు, ఇంటర్నెట్, డిజిటల్ వనరులు ఉపయోగించడంలో ప్రభావాన్ని అంచనా వేయడానికి ఏ విధమైన ఆలోచనలు చేయాలో విద్యార్థులకు వివరించారు. ప్రతి సవాలుకు పరిష్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తమ్మినేని హరిబాబు, వరంగల్ నిట్ బృందం, ప్రాజెక్టు అసోసియేట్ అమృత, అధ్యాపకులు శ్రావణి, రాణి, రేవతి, రాజా, షీబా, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

10/05/2025 | Vijayanagaram(Vijayanagaram District) | Page : 12
Source : https://epaper.sakshi.com/